ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 118 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 7 ఆగస్ట్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్





## ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం

### డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ ఉపసంహరించుకున్న కవిత

న్యూఢిల్లీ, ఆగస్ట్ 6 (ప్రభాత ఉదయం): దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఉపసంహరించుకున్నారు. సోమవారం రౌస్ అవెన్యూ కోర్టులో కవిత డిఫాల్ట్ బెయిల్ కేసు విచారణ వాయిదా పడింది. కవిత తరపు న్యాయవాదులు విచారణకు హాజరు కాకపో వడంతో జడ్జి కావేరి బవేజా అసహనం వ్యక్తం చేశారు. వాదనలకు రాకపోతే పిటిషన్ ఉపసంహ రించుకోవాలని

..మిగతా 2లో

## ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానం



### అమెరికాలో బిజీగా సిఎం రేవంత్

**పలు కంపెనీలతో చర్చలు.. ఒప్పందాలు**
**తెలంగానలో ఆర్సీసియం కంపెనీ కార్యకలాపాలు**
**ప్రతినిధులతో అధికారుల ఒప్పందం**

హైదరాబాద్, ఆగస్ట్ 6 (ప్రభాత ఉదయం): టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసియం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికా పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్సీసియం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. ఆర్సీసియం లాంటి కంపెనీలకు తగినంత మద్దతు పాటు మౌలిక సదుపాయాలను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్? బాబు చెప్పారు. ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరులుండటంతో.. హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు కంపెనీ సీఈవో గౌరవ్ సూరీ తెలిపారు. ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్య మిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు. ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్ ÷నాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సురెన్స్ రంగంలో హైదరాబాద్ పే కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడుతుందని అన్నారు. సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది. ప్రత్యేకంగా డేటా మేనేజ్మెంట్, డేటా స్టాటజీలో ఈ కంపెనీకి గుర్తింపు ఉంది. హైదరాబాద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో మరింత మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్య స్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.



## బంగ్లాదేశ్ పరిస్థితుల కన్నేసి ఉంచాం


### ఎప్పటికప్పడు ఆరా తీస్తున్నాం

**మానవతా దృక్పథంతో హసీనాకు ఆశ్రయం**
**అఖిలపక్షంలో జయశంకర్ వెల్లడి**

న్యూఢిల్లీ, ఆగస్ట్ 6 (ప్రభాత ఉదయం): బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అస్థిర పరిస్థితులను కేంద్రం నిశితంగా గమనిస్తోంది. ఈ క్రమంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. అక్కడి పరిణామాల గురించి విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పార్టీల నేతలకు వివరించారు. భారతీయుల్ని తరలించేంత ప్రమాదకరంగా అక్కడి పరిస్థితులు లేవని వెల్లడించారు. 'భారతీయలను తరలించేంతగా బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు ప్రమాదకరంగా లేవు. కానీ అక్కడి పరిస్థితుల్ని అత్యంత అప్రమత్తతతో గమనిస్తున్నాం. బంగ్లాదేశ్‌లో 12-13 వేల మంది భారతీయులున్నారు. పొరుగుదేశంలో ఉన్న మన ప్రజల భద్రత విషయమై అక్కడి ఆర్మీతో టచ్‌లో ఉన్నాం' అని మంత్రి వెల్లడించారు. అలాగే ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాతో భారత ప్రభుత్వం మాట్లాడిందన్నారు. మానవత్వ చర్యలో భాగంగానే ఆమెకు భారత్‌లో ఆశ్రయం ఇచ్చామని చెప్పారు. భవిష్యత్‌పై నిర్ణయం తీసుకోవడానికి ఆమెకు కొంత సమయం కావాలని భావిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. షేక్ హసీనాను గద్దె దింపడం వెనక విదేశీ కుట్ర ఏమైనా ఉందా..? అని ప్రశ్నించారు. దీనిపై ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుందని మంత్రి బదులిచ్చారు. 'అయితే, పాకిస్థాన్ దౌత్యవేత్త ఒకరు ఆందోళనలకు మద్దతుగా తన ప్రొ÷ల్ పిక్‌ను మార్చుకున్నారు' అని సమాధానం ఇవ్వడం గమనార్హం. ఇదిలాఉంటే.. హసీనా తన పదవికి రాజీనామా చేసి, దేశం వదిలివెళ్లిపోవడం వెనక అమెరికా హస్తం ఉందనే అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈమేరకు ఆమె కొన్ని నెలల క్రితం నర్మగర్భంగా సంకేతాలిచ్చారనే ప్రచారం జరుగుతోంది. ఆమె ప్రభుత్వానికి అమెరికాతో సత్సంబంధాలు లేకపోవడాన్ని దీనికి ప్రధాన కారణమనే భావిస్తున్నారు.

## నగర తాగునీటికి గోదావరి రెండోదశకు అనుమతి

### రెండోదశ పనులకు ప్రభుత్వం రూ.5,560 కోట్లు



హైదరాబాద్, ఆగస్ట్ 6 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ మహానగర తాగునీటి అవసరాలను మెరుగుపరిచేందుకు గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్-2కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ మంగళవారం జీవో జారీ చేసింది. రెండో దశ పనులకు ప్రభుత్వం రూ.5,560 కోట్లు కేటాయించింది. ఈ ప్రాజెక్టులో నగరానికి అదనపు జలాలను తరలించడంతో పాటు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాలను సైతం నింపనున్నది. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానంలో పనులు పూర్తి చేయనుంది. ప్రస్తుతం హైదరాబాద్ తాగునీటి అవసరాలకు అన్ని సోర్సుల నుంచి 580 ఎంజీడీల నుంచి 600 ఎంజీడీల నీరు సరఫరా అవుతున్నది. 2030 నాటికి నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని 170 ఎంజీడీల అదనపు జలాల్ని సరఫరా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందు కోసం గోదావరి నుంచే 30 టీఎంసీల నీటిని వాడుకునే వెసులుబాటు ఉన్నది. 2030 నాటికి హైదరాబాద్

..మిగతా 2లో



### న్యాయవాదుల తీరుపై

## సిజెఐ చంద్రచూడ్ అసహనం

### ఎంత ఒత్తిడితో పనిచేస్తున్నామో గమనించారా

**అందరూ తమకేసులే ముందంటే ఎలా అని ప్రశ్న**

న్యూఢిల్లీ ఆగస్ట్ 6 (ప్రభాత ఉదయం): న్యాయవాదులపై సీజేఐ చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు సుప్రీం కోర్టు న్యాయవాదులపై ప్రధాన న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కోర్టులు, న్యాయ మూర్తులపై ఎంత ఒత్తిడి ఉందో కనీసం అర్థం చేసుకోవాలని సీజేఐ అన్నారు. న్యాయ వాదులు ఒక రోజు సీజేఐ స్థానంలో కూర్చుంటే ఎంత ఒత్తడితో పని చేస్తున్నామో అన్న విషయం తెలుస్తుందని చంద్రచూడ్ అన్నారు. ఒక్కరోజు తమ స్థానంలో కూర్చుంటే.. మళ్లీ జీవితంలో ఆ స్థానంలోకి రాకుండా పారిపోతారని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పలువురు న్యాయవాదుల తీరుపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరూ

..మిగతా 2లో

## తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు


### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్, ఆగస్ట్ 6 (ప్రభాత ఉదయం): తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో పలుచోట్ల వీచే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగా, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి

..మిగతా 2లో



## ఎమ్మెల్యే ఫిరాయింపులపై విచారణ



### ఆదేశాలిచ్చేదాకా చర్య తీసుకోరా

**పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు ప్రశ్న**

హైదరాబాద్, ఆగస్ట్ 6 (ప్రభాత ఉదయం): పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేలా ఆదేశాలివ్వాలన్న పిటిషన్లపై కోర్టులో తేలేదాకా స్పీకర్ నిర్ణయం తీసుకోరా.. అంటూ హైకోర్టు సోమవారం అడ్వొకేట్ జనరల్ ని ప్రశ్నించింది. ఇప్పటికే నెల గడిచిందని, ఒకవేళ ఇంకో మూడు నెలలు వీటిపై నిర్ణయం వెలువరించక పోతే స్పీకర్ కూడా చర్యలు చేపట్టరా అని అడిగింది. భారాస తరపున ఎన్నికై కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్, భాజపా శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లపై సోమవారం జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి మరోసారి

..మిగతా 2లో



### తెలంగాణలో

## ఐటీ ఎగుమతుల తరుగుదల


### ఆందోళన కలిగిస్తోందంటూ కెటిఆర్ పోస్ట్

హైదరాబాద్, ఆగస్ట్ 6 (ప్రభాత ఉదయం): తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల ఆందోళన కలిగిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన ఆరేడేళ్లలో తెలంగాణలో ఐటీ ప్రగతి గణనీయంగా సాగిందని ఆయన గుర్తు చేశారు. ఐటీ ఉద్యోగాల కల్పనలో, ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ గొప్పగా సాగిందని, కానీ ప్రస్తుత పరిణామాలు ఆందోళనకంగా మారుతున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. తన సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్‌లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. తాజాగా రిలీజైన ఐటీ ట్రెండ్స్‌ను ప్రస్తావిస్తూ.. బీఆర్ఎస్ నేత కేటీఆర్.. తన పోస్టులో ఓ గ్రాఫ్‌ను కూడా ప్రజెంట్ చేశారు. తెలంగాణ ఐటీ ఎగుమతులు తగ్గడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. మరీ ఆందోళనకరమైన విషయం ఏంటంటే.. కొత్త ఐటీ ఉద్యోగాల కల్పన పడిపోయిందని,

..మిగతా 2లో

# మొరాయించిన గూడెందొడ్డి ఫేజ్ -1 పంపు మోటార్లు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7(ప్రభాత ఉదయం)సాగునీటి ఎత్తిపోతల పథకంలో భాగంగా ధరూర్ మండలంలో నిర్మించిన నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా గూడెందొడ్డి రిజర్వాయర్ వద్ద నిర్మించిన ఫేజ్ -1 పంపు మోటార్ లు మొరాయించాయి. దీంతో నీటి తోడివేత నిలిచిపోయింది. జూరాల నుంచి వరద నీటిని ఎత్తిపోసే ఫేజ్-1 పంపు మోటార్ల సాంకేతిక సమస్యతో (కన్వర్టర్ ఫేయిల్ కావడంతో) సోమవారం రాత్రి నుంచి ఆగిపోయాయి. పంపులకు అందించే ముఖ్యమైన సర్క్యూట్‌లో స్టాటికల్ ఫ్రీక్వెన్సీ కంపోనెంట్ (ఎస్ఎఫ్‌సీ) సమస్య కారణంగా నీటి ఎత్తిపోసే పంపులు ఆగిపోయాయని సమాచారం. అయితే సాంకేతిక సమస్యను నెట్టంపాడు ప్రాజెక్ట్ కింద ఉన్న పంపులను బీహెచ్ఈఎల్ కంపెనీ మాత్రమే మరమ్మతులు చేసేందుకు కాంట్రాక్టు దక్కించుకుంది. కాగా ఆ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ కింద రూ.1.13 కోట్లు బాకీ పడింది. బీహెచ్ఈఎల్‌కు ఇంత వరకు మెయిన్‌టెనెన్స్ పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు చేసేందుకు ముందుకు రావడం లేదని సమాచారం. వెంటనే పెండింగ్‌లో ఉన్న బకాయిలను స్థానిక ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులతో, రాష్ట్ర ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు చర్యలు చేపట్టారు. ఇదే విషయంపై ప్రాజెక్ట్ అధికారులతో మాట్లాడితే.. నెట్టంపాడు ఫేజ్-1 కింద ఉన్న పంపింగ్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దాదాపు 750 క్యూసెక్కులను పంపింగ్ చేసే పంపు ఆగిపోయింది. ఈ క్రమంలో జరిగిన ఘటనపై ఇరిగేషన్ అధికారులు స్పందించారు. బీహెచ్ఈఎల్ కంపెనీతో మాట్లాడి మరమ్మతులు చేపడుతామని తెలిపారు. ర్యాలంపాడు, గూడెందొడ్డి రిజర్వాయర్ ల నుంచి కాలువకు నీటి సరఫరా జరుగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటి సరఫరా జరుగుతోందని ప్రాజెక్టు ఇ ఇ రహీముద్దీన్ తెలిపారు.

# జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేయాలి

### జిహెచ్ఎంసి ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ ముందు ధర్నా

హైదరాబాద్, ఆగస్టు6(ప్రభాత ఉదయం) జిహెచ్ఎంసి లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు, ఏఐటీయూసీ, హెచ్ ఎం ఎస్, ఐ ఎఫ్ టి యు సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం పారిశుధ్య కార్మికుల సమస్యలపై సిఐటియు, ఏఐటీయూసీ, హెచ్ ఎం ఎస్, ఐ ఎఫ్ టి యు లు సంయుక్తంగా ధర్నా చేపట్టారు. అనంతరం జిహెచ్ఎంసి అడ్మినిస్ట్రేషన్ అధికారి నలిని పద్మావతి కి వినతి పత్రం అందజేశారు .ఈ ధర్నాలో సిఐటియు, ఏఐటీయూసీ, హెచ్ ఎం ఎస్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ ధర్నాను ఉద్దేశించి హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బ రామారావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర నాయకులు జె వెంకటేష్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, ఐ.ఎఫ్.టి.యూ రాష్ట్ర నాయకులు శివ బాబు, ఏఐయుటియుసి రాష్ట్ర నాయకులు బాబురావు మాట్లాడుతూ... గత 25 సంవత్సరాలుగా ల గ్రేటర్ హైదరాబాద్ లోని కోటి మంది ప్రజానీకానికి పారిశుధ్య నిర్వహణలో జిహెచ్ఎంసి కాంట్రాక్టు కార్మికులు సమర్ధవంతంగా పనిచేస్తున్నారు. జిహెచ్ఎంసిలో వేతనాలు పెరిగి మూడు సంవత్సరాలు కావస్తున్నది అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల పేరుతో జీతాలు పెంచడంలో తీవ్రమైన జాప్యం జరిగింది. రిటైర్ అయ్యే కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోకపోవడం వల్ల ఉన్న సిబ్బంది పైనే పని భారం తీవ్రంగా పెరుగుతుంద న్నారు. కార్మికులకు చట్టప్రకారం సెలవులు మంజూరు చేయకుండా ఉన్నతాధికారుల ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తీవ్రమైన ఎండలు,చలికి, వర్షాలలో సైతం అనేక ఇబ్బందులు పడుతూ హైదరాబాద్ నగరాన్ని శుభ్రంగా ఉంచడంలో జిహెచ్ఎంసి పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికుల కష్టం ఎంతగానో ఉన్నదన్నారు. ఉద్యోగ భద్రత లభిస్తుందని జిహెచ్ఎంసి లో అనేక కష్టాల కోర్చి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పర్మనెంట్ చేయాలని పర్మనెంట్ చేసేంతవరకు కనీస వేతనాలు 26 వేల రూపాయలకు వెంటనే పెంచాలని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని పురుష కార్మికులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని హాజరులో వేతనాల చెల్లింపుల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని జిహెచ్ఎంసి ఉద్యోగ కార్మిక సంఘాల తరపున కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి రాములు, హరినాథరావు, టి ఆనంద్, మద్దిలేటి, హెచ్ ఎం ఎస్ రాష్ట్ర నాయకులు హమీద్, సిఐటియు కిషన్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో పారిశుధ్య కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేస్తున్న ఏఐటియుసి నాయకులు


జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులు


బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

గద్వాల(ధరూర్) ఆగస్టు 7(ప్రభాత ఉదయం) ధరూర్ మండల పరిధిలోని జాంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సునీతా, కృష్ణ లు పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుమాల రేవతి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులను విద్యార్థులతో కలిసి శాలువా, పూలమాలలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యకు దూరమౌతున్న విద్యార్థులను పాఠశాల బాట పట్టించి,విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కల్పించి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు జ్యోష్న,మహేష్, ఆంజనేయులు, వీరన్న గౌడ్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఖాజా బీ గ్రామస్థులు తదితరులు ఉన్నారు.


రంగాపూర్ పుష్కర ఘాట్ వద్ద మొసలిని నదిలోకి తీసుకెళ్తున్న సిబ్బంది

## రంగాపూర్ కృష్ణానది పుష్కర ఘాటు వద్ద మొసలి ప్రత్యక్షం

పెబ్బేర్, ఆగస్ట్ 6(ప్రభాత ఉదయం) కృష్ణానదిలో ఓ మొసలి కలకలం సృష్టించిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పెబ్బేరు మండలం రంగాపూర్ లో గల కృష్ణానదీ తీరాన భారీ మొసలి ప్రత్యక్షమైంది. కృష్ణనదీ ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో రంగాపూర్ పుష్కరఘాట్ వద్ద మొసలి ఒడ్డుకు చేరుకోంది. కృష్ణానది చూడటానికి వచ్చిన సందర్శకులు మొసలినిచూడటంతో కొంత ఆందోళనకు గురయ్యారు. దీంతో అధికారులు స్థానికుల సహాయంతో మొసలిని కృష్ణానదిలో కి వదిలారు.



## కళాశాలలో స్వచ్ఛదనం-పచ్చధనం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు (ప్రభాత ఉదయం)గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం స్వచ్ఛదనం - పచ్ఛధనం కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ఎన్ సీసీ కో ఆర్డినేటర్ జగన్ మోహన్ మరియు అధ్యాపక బృందం, విద్యార్థినిలు వివిధ రకాల మొక్కలను నాటడం నాటారు. అదేవిధంగా కళాశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య డాక్టర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమములో ఆచార్య జయశంకర్ సార్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాతుతూ తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ సార్ విద్యావేత్తగా తెలంగాణ సమాజాన్ని జాగృతులను చేశారని, తెలంగాణలో వివిధ ఉద్యమాలలో తొలిదశ, మలిదశలలో తన యొన్కక్క బావాలను తెలంగాణ సమాజానికి అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపక బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు

## తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల

**మొదటి పేజీ తరువాయి...**

2022-23 సంవత్సరంతో పోలిస్తే ఆ ఉద్యోగాల నియామకాలు మూడో వంతు పడిపోయినట్లు ఆయన వెల్లడించారు. ఐటీ ఎగుమతుల్లో జరిగిన తరుగుదలపై కేటీఆర్ తన ట్వీట్‌లో కొన్ని గణాంకాలను ప్రచురించారు. 2022-23 సంవత్సరంలో తెలంగాణలో 57,706 కోట్ల ఐటీ ఎగుమతులు జరిగాయని, కానీ 2023-24లో కేవలం 26,948 కోట్ల ఎగుమతులు మాత్రమే జరిగినట్లు కేటీఆర్ తెలిపారు. ఇక ఐటీ ఎంఎ÷-లాయిమ్మెంట్ గ్రోత్ గణాంకాలను కూడా ప్రజెంట్ చేశారు. 2022-23 కాలంలో 1,27,594 కొత్త ఉద్యోగాలను తెలంగాణలో సృష్టించారని, కానీ 2023-24 కాలంలో కేవలం 40,285 కొత్త ఉద్యోగాలను మాత్రమే కల్పించినట్లు ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఐటీ రంగం కీలకమైందని, బీఆర్ఎస్ పాలన సమయంలో ఐటీ రంగం అసాధారణ ప్రగతిని చవిచూసిందన్నారు. గత తెలంగాణ సర్కారు ఎన్నో ప్రగతిశీల పథకాలను అమలు చేసిందని, టీఎస్ఐపాస్ లాంటి పథకాలతో ఐటీ ప్రగతి గణనీయంగా సాగిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీ రంగారన్ని విస్మరిస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలిపారు.

## ఎమ్మెల్యే ఫిరాయింపులపై విచారణ

**మొదటి పేజీ తరువాయి...**

విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నంతవరకు స్పీకర్ నిర్ణయం తీసుకోరా అని న్యాయమూర్తి ప్రశ్నించగా ఏజీ ఎ.సుదర్శన్‌రెడ్డి సమాధానమిస్తూ ఇవి రాజ్యాంగపరమైన అంశాలని, వాటిని కోర్టులు దాటవేయలేవని పేర్కొన్నారు. పిటిషనర్లు కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు స్పీకర్‌కు ఫిర్యాదులు ఇచ్చిన వెంటనే హైకోర్టును ఆశ్రయించారన్నారు. వాటిని పరిశీలించడానికి స్పీకర్‌కు తగిన గడువు కూడా ఇవ్వలేదన్నారు. పిటిషనర్లు స్పీకర్‌పై తీవ్రమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ నిర్ణయం తీసుకునేదాకా కోర్టులు జోక్యం చేసుకోజాలవని సుప్రీంకోర్టు వెలువరించిన పలు తీర్పులను ప్రస్తావించారు. స్పీకర్ నిర్ణయం తీసుకున్న తరువాత వాటిని సమీక్షించవచ్చన్నారు. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపిస్తూ.. పిటిషన్లను తీసుకోవడానికే స్పీకర్ కార్యాలయం నిరాకరించిందని, హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేసిన తరువాత తీసుకుందన్నారు. నెల రోజుల తరువాత కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు.

## నగర తాగునీటికి గోదావరి రెండోదశకు అనుమతి

**మొదటి పేజీ తరువాయి...**

నగర తాగునీటి డిమాండ్ 750 ఎంజీడీలకు పెరుగుతుందని అంచనా. 2050 నాటికి 1014 ఎంజీడీలుగా ఉండబోతున్నది. ఫేజ్-1 కింద నగర ప్రజల నీటి అవసరాల కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జలమండలి ఇప్పటికే 10 టీఎంసీల నీరు తరలిస్తున్నది. తాజాగా పథకం రెండో దశ ద్వారా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి మరో 15 టీఎంసీల నీరు వాడుకునే అవకాశం ఉంది. ఈ 15 టీఎంసీల్లో 10 టీఎంసీలు నగర ప్రజల తాగునీటి అవసరాలకు పోగా.. మూసీ ప్రక్షాళనలో భాగంగా జంట జలాశయాలను పునరుజ్జీవనం చేసేందుకు మిగిలిన 5 టీఎంసీలను ఉపయోగించనున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను వాప్కోస్ కంపెనీ సిద్ధం చేసింది. ఇందులో పంప్‌హౌస్‌లు, సబ్‌స్టేషన్లు, మల్లన్న సాగర్ నుంచి ఘన్‌పూర్ వరకు 3600 ఎంఎం డయా భారీ పైపు లైన్ నిర్మించనున్నారు. అంతే కాకుండా ఘన్‌పూర్, శామీర్‌పేట వద్ద 780 ఎంఎల్‌డీల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మిస్తారు. ఘన్‌పూర్ నుంచి ముత్తంగి వరకు పంపింగ్ మెయిన్ నిర్మాణంతో పాటు.. ఇతర పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

## న్యాయవాదుల తీరుపై సిజెఐ చంద్రచూడ్ అసహనం

**మొదటి పేజీ తరువాయి...**

తమ కేసు ముందుగా విచారణ చేపట్టాలని కోరుతున్నారు గానీ.. న్యాయమూర్తుల మీద ఉన్న ఒత్తిడిని ఎవరూ పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలపై అనర్హత వేసేందుకు స్పీకర్ నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ శివసేన (యూబీటీ) సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో దీనిపై ముందస్తు విచారణ చేపట్టాలని కౌన్సిల్ ధర్మాసనానికి అభ్యర్థించింది. అయితే, దీనికి సంబంధించిన పత్రాలు అందించేందుకు సమయం కావాలని ప్రతివాదులు కోరడంతో వచ్చే వారానికి వాయిదా వేసింది. దీంతో పిటిషనర్ తరఫు న్యాయబృందం అభ్యంతరం వ్యక్తంచేసింది. అంతకంటే ముందుగానే పిటిషన్‌ను విచారించాలని కోరింది. దీంతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ఆగ్రహానికి గురయ్యారు. ముంబై చెంబుర్ కాలేజిలో విద్యార్థినిలు బురఖా, హిజాబ్ రద్దు చేసిన వ్యవహారంపై విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్కరూ తమ కేసు ముందుగా విచారణ చేపట్టాలని కోరుతున్నారని... కానీ న్యాయమూర్తుల మీద ఉన్న ఒత్తిడిని ఎవరూ పట్టించుకునే పరిస్థితుల్లో లేరని తెలిపారు. ప్రతి ఒక్క పిటిషన్‌పై విచారణ చేస్తామని.. దానికి ఒక తేదీని ఇస్తామన్నారు. ఆ విషయాన్ని అర్థం చేసుకోవాలి కానీ న్యాయమూర్తులను, కోర్టును శాసించవద్దు అని జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. దీనిపై కొందరు విద్యార్థులు బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. న్యాయమూర్తులు ఎఎస్ చందూర్కర్, రాజేష్ పాటిల్‌లతో కూడిన డివిజన్ బెంచ్ కళాశాల తీసుకున్న నిర్ణయంలో జోక్యం చేసుకోబోమని తెలిపారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం

**మొదటి పేజీ తరువాయి...**

జడ్జి కావేరి బవేజా పేర్కొన్నారు. కేసును వాయుదా వేస్తూ కోర్టు తుది విచారణ జరుపుతామని తెలిపింది. బుధవారం విచారణ జరగనున్న నేపథ్యంలోకేసును కవిత న్యాయవాదులు ఉపసంహరించుకున్నారు. సీబీఐ చార్జ్‌షీట్ లో తప్పులు ఉన్నాయని కవిత డిఫాల్ట్ బెయిల్‌కు అర్హురాలని జూలై 6న కవిత న్యాయవాదులు డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ వేశారు. చార్జ్ షీట్లో తప్పులేవి లేవని సీబీఐ తెలిపింది. ఇప్పటికే సీబీఐ చార్జ్ షీట్‌ను జూలై 22న కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఆగస్టు 9న చార్జ్ షీట్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరపనుంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పట్లో తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే మార్గాలు ఏ మాత్రం కనిపించట్లేదు. ఇప్పటికే బెయిల్ పిటిషన్‌ను పలుమార్లు పక్కనెట్టిన రౌస్ అవెన్యూ కోర్టు.. సోమవారం నాడు డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ విచారణను వాయిదా వేసింది. విచారణకు వస్తుందనుకుంటే.. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఉపసంహరించుకున్నారు. కవితను మార్చి- 15న తొలుత ఈడీ, ఆ తర్వాత ఏప్రిల్- 11న సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి కూడా కవిత బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే ఈడీ, సీబీఐ పెట్టిన రెండు కేసుల్లోనూ సాధారణ బెయిల్ ఇవ్వాలన్న పిటిషన్‌ను గతంలోనే ట్రయల్ కోర్టు కొట్టివేసింది. ఈ ఆదేశాలను ఢిల్లీ హైకోర్టులో కవిత సవాల్ చేశారు. అయితే ఆమెకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది.

## తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. హైదరాబాద్‌లో ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుంది.. పలుచోట్ల మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, వనపర్తి, మెదక్, నల్గొండ, వరంగల్, సిద్దిపేట, మహబూబాబాద్, కొత్తగూడెంతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా కొణిజెర్లలో 148 మిల్లీమీటర్లు, తల్లాడలో 120 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ పేర్కొంది.

# అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరి చేస్తారా లేదా

### బిజెపి అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య

శంషాబాద్, ఆగస్టు 6( ప్రభాత ఉదయం) అర్హులైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేస్తారా లేదా అని శంషాబాద్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పెద్ద తూప్రా మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు . టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాలనలో ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అదే బాటలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా నడుస్తున్నదని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేసి హామీని నిలబెట్టుకోవాలని ఆయన సూచించారు. రేషన్ కార్డుల పై నిత్యావసర సరుకులను కేంద్ర ప్రభుత్వం అందజేస్తుండగా కొత్త కార్డులను మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చిన ఇబ్బంది ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రేషన్ కార్డులు ఇవ్వడంలో నిర్లక్ష్య వైఖరి వహిస్తునడంతో పేద ప్రజలకు తీరని అన్యాయం జరుగుతున్నదని వెంకటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత బియ్యాన్ని ప్రజలు అందుకోలేకపోతున్నారని రిక్కా డితే గాని డొక్కాడని పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో అన్యాయం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులను మంజూరు చేయకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని చిటికెల వెంకటయ్య హెచ్చరించారు.



# తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు


నివాళులు అర్పిస్తున్న వర్సిటీ ఉన్నతాధికారులు


ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జర్నలిస్టులు


రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కార్యాలయం ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్

బుద్వేల్, ఆగస్టు6(ప్రభాత ఉదయం) : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం అంతర ప్రవేశద్వారం వద్ద ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి రిజిస్ట్రార్, పరిశోధన సంచాలకులు డాక్టర్ పి. రఘురాం రెడ్డి పూలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణా సాధన లో జయశంకర్ పాత్ర ని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని జయశంకర్ సార్ కి నివాళు లర్పించారు.


ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామి రెడ్డి

# కాటేదాన్ పయనీర్ కాన్సెప్ట్ హై స్కూల్ బస్సు బోల్తా



బోల్తా పడిన స్కూల్ బస్సు



బస్సు వేగాన్ని ఆపిన కారు, విద్యుత్ స్తంభాలు





గాయపడ్డ విద్యార్థులు





గాయపడ్డ విద్యార్థులను పరమార్శిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



బస్సు ప్రమాదం గురించి మాట్లాడుతున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## తొమ్మిది మంది విద్యార్థుల కు స్వల్ప గాయాలు
## కారు, విద్యుత్ స్తంభాలు ఉండటంతో తప్పిన పెను ప్రమాదం
## డ్రైవర్ పై 377 సెక్షన్ ప్రకారం కేసు నమోదు

బుద్వేల్, ఆగస్టు6(ప్రభాత ఉదయం) : డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా స్కూల్ బస్సు బోల్తా కొట్టింది . వెనకాల పార్కు చేసి ఉన్న కారు, విద్యుత్ స్తంభాలను ఢీకొని బస్సు పక్కకు పడిపోయింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో ఉన్న 9 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. మంజుల అనే విద్యార్థికి తలకు దెబ్బ తగిలింది. ఈ సంఘటన మైలార్ దేవ్ పల్లి డివిజన్ టీఎన్జీవోస్ కాలనీ మణికంఠ హిల్స్ పయనీర్ కాన్సెప్ట్ స్కూల్ వద్ద మంగళవారం సాయంత్రం జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పాఠశాల ముగిశాక విద్యార్థులను వారి ఇండ్లకు తీసుకువెళ్లడానికి కాటేదాన్ టిఎన్జీవోస్ కాలనీ మణికంఠ హిల్స్ లో గల పయనీర్ కాన్సెప్ట్ స్కూల్ బయట బస్సు లో నిలిపిన డ్రైవర్ ఆదిల్ పక్క వారితో మాట్లాడుతున్నాడు. బస్సులో విద్యార్థులను తీసుకుని వెళ్లే ఆయమ్మ ఫాతిమా విద్యార్థులను బస్సు ఎక్కిస్తుంది . బస్సు లోకి విద్యార్థులు ఎక్కుతుండగా బస్సు నిలిపిన ప్రాంతం ఎత్తైన ప్రదేశం గా ఉండడంతో వెనుకాలకు వంపుగా ఉండి బస్సు వేగంగా వెనుకకు వెళ్ళిపోయింది . ఈ సంఘటనతో ఆయమ్మ ఫాతిమా బస్సు ఆపడానికి ప్రయత్నించగా స్వల్ప గాయాలకు గురైంది . వెనుకకు వేగంగా వెళ్లిపోయిన స్కూల్ బస్సు వెంకటేష్ మేస్త్రి ఇంటి ముందు ఉన్న విద్యుత్ స్తంభాలతో పాటు ఆగి ఉన్న టీఎస్ యుబీ 0850 నెంబర్ కారు ఢీ కొట్టి పక్కకు బోల్తా పడింది. టీఎస్ 07 యూ ఎఫ్ 1798 నెంబర్ బస్సులో ప్రగతి కాలనీ, బృందావన్ కాలనీ ప్రాంతాలకు వెళ్లే 7,8,9 తరగతులకు చెందిన 30 మంది విద్యార్థులు గగ్గోలు పెట్టి ఆర్తనాదాలు చేశారు . పక్కన ఉన్న వాళ్ళు అక్కడికి చేరుకొని బస్సులో నుంచి విద్యార్థులు కిటికీలను పగలగొట్టి బయటికి తీసి స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఎక్కువగా గాయపడ్డ వారిని అత్తాపూర్ లోని ఆసుపత్రికి తీసుకువెళ్లారు . ఈ సంఘటన స్థానికంగా చర్చనీయాశమైంది. వందల సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ వద్దకు చేరుకొని తమ పిల్లలు క్షేమంగా ఉన్నారా ...అంటూ చూసుకున్నారు. రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, మైలార్ దేవ్ పల్లి ఎస్ ఐ పైడి నాయుడు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. బస్సు ప్రమాదంలో 9వ తరగతి చెందిన భాస్కర్ నిహారిక ఆయుషి, 8వ తరగతికి చెందిన నిషిక , విశాల్ , ఆకృతి, 6వ తరగతికి చెందిన అభిషేక్ తో పాటు మంజుల అనే విద్యార్థి గాయాలకు గురైనట్లు సమాచారం .

### విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం : రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్

స్కూల్ బస్సు బోల్తా పడిన విషయమై రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ, డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా స్కూల్ బస్సు వెనుకాలకు వెళ్లి కారు, విద్యుత్ స్తంభాలను ఢీకొని బోల్తా పడిందన్నారు. ఈ ప్రమాదంలో 9 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలైనాయన్నారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ ఆదిల్, పాఠశాల యాజమాన్యపై 377 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేశామని అన్నారు. బస్సు ఫిట్నెస్ తదితర అంశాలపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

### ఎమ్మెల్యే, కార్పొరేటర్ల పరమార్శ

గాయపడ్డ విద్యార్థులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ , మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పరమార్శించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు.



## బెల్లంను పట్టుకున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం పోలీసులు

### హైదర్‌గూడలో పెద్ద ఎత్తున గుడంబ తయారీకి ఉపయోగించే బెల్లం స్వాధీనం

బుద్వేల్, ఆగస్టు6(ప్రభాత ఉదయం): గుడుంబా తయారీ కి ఉపయోగించే బెల్లంను, పటికను స్వాధీనం చేసుకున్నట్లు రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం అడిషనల్ కమిషనర్ ఆర్. కిషన్ తెలిపారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి లో గల శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడిం చారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం పోలీసులు సోమవారం రాత్రి హైదర్ గూడ కేశవనగర్ కాలనీలో ఓ కారులో 14 బెల్లం బస్తాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కారులో ఉన్న మ గ్గురిలో ఇద్దరు పారిపోగా బేగంబజార్ కు చెందిన పరాస్ బాటియ అనే (22) వ్యక్తిని పట్టుకున్నారు. అతని ద్వారా వివరాలు సేకరించగా, హైదర్ గూడ కేశవనగర్ కాలనీలో ఉన్న గోదాముకు తీసుకువెళుతున్నట్లు తెలిపాడు. ఎక్సైజ్ పోలీసులు ఆ గోదాముకు వెళ్లి గోదాములో నిల్వ ఉంచిన మరో 7,320 కిలోల బెల్లం తో పాటు నలబై కిలోల సంచిలో ఉన్న పటిక, రెండు లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకున్నారు. కారులో ఉన్న బెల్లం తో పాటు గోదాములో లభ్యం అయిన బెల్లం మొత్తం కలిపి 7,740 కిలోల బెల్లం ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 6లక్షల వరకు ఉంటుందన్నారు. ఏపీ09 ఏఆర్ 5876 నెంబర్ కారును స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారు చేయడానికి ఈ బెల్లంను ఉపయోగిస్తారని, దానిని నల్గొండ జిల్లాలలోని తండాలకు తీసుకువెళుతున్నట్లు ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు. ఈ బెల్లం ను లాతూర్ నుంచి తీసుకువచ్చినట్లు తెలిసింది. ఈ కేసులో కారులోంచి పారిపోయిన వారిలో అన్వేతు బాలకోటి, గణేశాయశుదాస్ ఉన్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం అడిషనల్ కమీషనర్ ఆర్.కిషన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జే.జీవన్ కుమార్, ఇన్స్పెక్టర్ బి.చంద్రశేఖర్, ఎస్ఐ రవి చల్ల తో పాటు శం షాబాద్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గంద్ర దేవేందర్రావు లు ఉన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

## మండల కేంద్రంలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి

### ప్రొఫెసర్ జయశంకర్ కు నివాళులర్పించిన నాయకులు

మొయినాబాద్, ఆగష్టు 6(ప్రభాత ఉదయం) మొయినాబాద్ మండల కేంద్రం తెలంగాణ జాతిపిత, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిన మహాజ్ఞాని ఉద్యమ స్ఫూర్తిప్రదాత తెలంగాణ సిద్ధాంతకర్త అచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. తెలంగాణ జాతిపిత మూడు తరాల తెలంగాణ ఉద్యమ నేత స్వర్గీయ ఆచార్య కొత్త పల్లి జయశంకర్ 90 వ జయంతి మొయినాబాద్ చౌరస్తాలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘంఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత రెడ్డి , మండల విశ్వకర్మ అధ్యక్షులు సంతోష్ చారి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర పోరాటంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర ఎంతో ఉందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఎంతో ఉపయోగపడిందన్నారు. మండల కేంద్రంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, అజిత్ నగర్ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మండల విశ్వకర్మ అధ్యక్షులు సంతోష్ చారి, వడ్ల నరసింహ చారి, మాజీ అధ్యక్షులు కృష్ణమాచారి ఉపాధ్యక్షులు రాజగోపాల్, కార్యదర్శులు వెంకటేష్ చారి, రమేష్ చారి, మాజీ సర్పంచ్ భాస్కర్ చారి, శ్రీనివాస చారి,చిన్నయ్య చారి , మొయినాబాద్ మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు,హౌఉ ద్యోగులు,విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టండి

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### వివిధ విభాగాల అధికారుల ఆదేశించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



బండ్లగూడ, ఆగస్ట్ 6(ప్రభాత ఉదయం) అభివృద్ధి పనులు క్షేత్రస్థాయిలో వేగవంతంగా చేపట్టి ప్రజల అవసరాలు తీర్చే విధంగా పనులు చేపట్టాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అధికారం ఆదేశించారు. మంగళవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పి అండ్ టి కాలనీ నుండి అత్తాపూర్ వరకుహెచ్ ఆర్ డి సి ఎల్ ఆధ్వర్యంలో మూసీ నదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరిశీలించారు అనంతరం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ తాగునీరు సమస్య తీరేందుకు జలమండలి ఆధ్వర్యంలో చేపట్టిన మిషన్ భగీరథ పైప్లైన్ పనులను పిఎన్టి కాలనీ లో పరిశీలించారు.

## పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి

### కార్పొరేటర్ పద్మావతి పాపయ్య
### స్వచ్ఛ ధనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించిన కార్పొరేటర్ పద్మావతి



మంచినీటి ట్యాంకు వద్ద పారిశుద్ధ్య కార్మికులతో కలిసి చెత్త చదారాన్ని తొలగిస్తున్న కార్పొరేటర్ పద్మావతి

బండ్లగూడ, ఆగస్టు7(ప్రభాత ఉదయం) స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు అయినప్పుడే సంపూర్ణమైన ఆరోగ్యానికి దోహద పడుతుందని బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఏడో వార్డు కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. మంగళవారం వార్డు పరిధిలోని మంచినీటి ట్యాంక్ వద్ద చెత్త చెదారాన్ని తొలగించి మంచినీటి ట్యాంకు క్లోరినేషన్ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మావతి పాప యాదవ్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమమును ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ వార్డు యందు పి అండ్ టి కాలనీలో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య , కాలనీ వాసులు, సిబ్బందితో కలిసి బస్తి దవఖాన దగ్గర ఉన్న వాటర్ ట్యాంక్ ను క్లోరినేషన్ చేసి, చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి క్లీనింగ్ చేయించారు. .ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్,నదిమ్,వార్డు అధికారి ఇమ్రాన్ , కాలనీవాసులు కుతుబుద్దీన్, జాఫర్ , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బండ్లగూడ భవాని కాలనీలో పచ్చదనం...
స్వచ్ఛతనంపై అవగాహన కల్పించిన మున్సిపల్ అధికారులు

## మా కాలనీలో సమస్యలు పరిష్కరించండి

### భవాని కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ కుమార్
### స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగస్వాములమవుతాం
### భవాని కాలనీలో అవగాహన కార్యక్రమం

బండ్లగూడ, ఆగస్టు7(ప్రభాత ఉదయం) ప్రభుత్వ పన్నులు చెల్లిస్తున్నామని మా కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్, కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం పనులు, వీధి దీపాలు ఏర్పాటు చేపట్టండని బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవాని కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ కుమార్ ప్రజా ప్రతినిధులు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవాని కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా 8 వార్డు నందుగల భవాని కాలనీలో స్థానిక కార్పొరేటర్ భూపాల్ గౌడ్ , మేయర్ లతా ప్రేమ్ గౌడ్ , డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర సూచన మేరకు వాటర్ ట్యాంక్ పరిసరాల క్లీనింగ్, పబ్లిక్ స్థలాల క్లీనింగు , ఇంకుడు గుంతల ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ... తమ కాలనీలో ఎన్నో ఏళ్లుగా కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నామని భవన నిర్మాణ పన్ను, ప్రాపర్టీ టాక్స్, నేటి పన్ను, విద్యుత్ బిల్లులో సకాలంలో చెల్లిస్తున్నామని అయితే కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు ఏళ్ల తరబడి ఏర్పాటు చేయకపోవడంలో తాము ఎంతో ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని తమ కాలనీలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధ్యక్షులు అశోక్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ సూర్య ప్రకాష్ , ఆర్ పి వనజ, సానిటరీ జవాన్ సురేష్ , ఆశ వర్కర్ విజయ , పారిశుద్ధ్య కార్మికులు, , భవాని కాలనీ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శైలజా జ్ఞానేష్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్, ట్రెజరర్ నాగేశ్వర్ రెడ్డి కమిటీ సభ్యులు చక్రధర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, రాజ్ కుమార్, కిరణ్ బుడ్డే, తిరుపతి రెడ్డి మరియు కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పని చేయండి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన జలమండలి నూతన జీఎం సాయి లక్ష్మి, డీజీఎం జవహార్

రాజేంద్రనగర్, ఆగస్టు6(ప్రభాత ఉదయం) సర్కిల్ పరిధిలో మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్య తో ప్రజలు ఇబ్బందుల గురికాకుండా అధికారులు పనిచేయాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ సూచించారు. మంగళవారం ఇటీవల రాజేంద్రనగర్ జలమండలి డివిజన్ జనరల్ మేనేజర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సాయి లక్ష్మి, డిప్యూటీ జనరల్ మేనేజర్లు జవహార్ లు మేనేజర్ లు శ్రావ్యరెడ్డి, సాజిద్ అలీ, వర్క్ ఇన్స్పెక్టర్ జావిద్, అక్తర్ లు నాతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... ప్రజలకు అధికారులు బాధ్యతాయుతంగా అందుబాటులో ఉండి సత్వరమే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘనంగా నివాళులు



ప్రజా యుద్ధ నౌక గద్దర్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ఎ. సదాలక్ష్మి, తదితరులు



గద్దర్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు పోరెడ్డి ధర్మారెడ్డి, తదితరులు



రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో గద్దర్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పి. అర్చన జయప్రకాష్

బుద్వేల్, ఆగస్టు6(ప్రభాత ఉదయం) : ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు . రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి. అర్చన జయప్రకాష్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పచ్చ నర్సింగ్ రావు తో పాటు దళిత నాయకులు పంబాల రాజు, డి. రమేష్, పి శ్రీనివాసులు , పత్యారా నరసింహ , ఎడ్లకాడి సూర్యం, డి. ఉమారెడ్డి, డాక్టర్ వేము వందనం, పెంటయ్య, బాల్ రాజ్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

### ఉడంగడ్డ లో....

ఉడం గడ్డ దళిత బస్తీలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ. సదాలక్ష్మి గద్దర్ Applications పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.


### బీఆర్ఎస్ ఆధ్వర్యంలో....

బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అధికములో నాయకులు వి. ప్రీతమరాజు, డి ఉమారెడ్డి ఎడ్ల కాడి సూర్యం తదితరులు పాల్గొన్నారు

# తుమ్మిళ్ల ఎత్తిపోతల వద్ద ఉద్రిక్తత



ఎమ్మెల్యే విజయుడు



మాజీ ఎమ్మెల్యే సంపత్

## హోరా హోరీగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల నినాదాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు (ప్రభాత ఉదయం)అలంపూర్ నియోజకవర్గం తుమ్మిళ్ల ఎత్తిపోతల వద్ద మంగళవారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా తుమ్మిళ్లకు పెద్ద ఎత్తున వరద రావడంతో మంగళవారం ఉదయం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఎత్తిపోతల మోటార్లను ప్రారంభించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ హుటాహుటిన తుమ్మిళ్ల ఎత్తిపోతల వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సిబ్బందితో వాదనకు దిగారు. తుమ్మిళ్ల ప్రాజెక్టు ఏర్పాటు కావడానికి కృషి చేసింది నేను. అధికారంలో ఉన్నది మా ప్రభుత్వం మోటార్లను నేను ప్రారంభించాలి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేచే ఎలా ప్రారంభిస్తారు అని సిబ్బందిపై సంపత్ కుమార్ మండిపడినట్లు తెలిసింది. మోటార్ పంపుసెట్లను ఆపివేయడంతో ఎమ్మెల్యే విజయుడు వాటర్ డెలివరీ పాయింట్ల వద్ద బైఠాయించారు. నీటి విడుదల కోసం గత వారం రోజులుగా అధికారులతో మాట్లాడి ఏర్పాట్లు చేసాం. ఎమ్మెల్యేగా మోటారు పంపులను ప్రారంభించే అర్హత నాకు ఉంది. ఎలా ఆఫ్ చేస్తారు అని ఎమ్మెల్యే ప్రశ్నిస్తున్నారు. నీళ్లను విడుదల చేసే వరకు ఇక్కడి నుంచి కదిలేదే లేదు అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అటు మాజీ ఎమ్మెల్యే, ఇటు ఎమ్మెల్యేకు అధికారులు, పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నాలు చేస్తున్న సఫలం కావడం లేదు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు



## తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివి

### కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు.

కూకట్‌పల్లి, ఆగస్టు 6 (ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు మరువలేనివని కేపిహెచ్బిడివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు డివిజన్లోని చైతన్య ఫుడ్ కోర్ట్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం 6వ ఫేస్ శివాలయంలోని బతుకమ్మ కుంటలో దోమల యొక్క లార్వా పెరగకుండా గంబుజియా చేప పిల్లలను వదిలారు. అనంతరం బస్తీ దవాఖాన వద్ద రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడంలో జయశంకర్ సేవలు మరువలేనివని గుర్తు చేశారు. అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని, నీటి నిల్వలు ఇంటి ఆవరణలో ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ సాయి ప్రసాద్, ఎంటోమొలజీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, మరియు సురేష్ రెడ్డి, జి ఎల్ ఎన్ రెడ్డి, భాస్కర్ నాయి, రామస్వామి, ప్రసాద్, శ్రీరామ్, సుబ్రహ్మణ్యం రాజు, సోమేశ్, గఫూర్, మహబూబ్, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.





## ఔటర్ రింగ్ రోడ్డుపై కలకలం రేపిన ప్రమాదం

### పెద్ద గోల్కొండ వద్ద జరిగిన ప్రమాదంలో మొండెం నుండి వేరుపడిన తల.

శంషాబాద్, ఆగస్టు 6( ప్రభాత ఉదయం) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డుపై సోమవారం రాత్రి పెద్ద గోల్కొండ సమీపంలో ఘోర ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన వ్యక్తి మొండెం నుండి తల వేరు కావడం తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డుపై చోటుచేసుకున్నది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఔటర్ రింగ్ రోడ్డుపై వేగంగా వేగంగా వెళుతున్న వాహనం అతడు అక్కడికక్కడే మరణించాడు. బొంగులూరు ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి తన వాహనంలో శంషాబాద్ వైపు నుండి బొంగులూరు వైపు వెళ్తున్నాడు పెద్ద గోల్కొండ సమీపంలోనికి చేరుకోగానే రోడ్డుపై ఉన్న వ్యక్తిని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదానికి గురైన వ్యక్తిని శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఊటుపల్లి గ్రామానికి చెందిన తోట్ల అంజయ్యగా గుర్తించారు. ప్రమాదంలో అంజయ్య తల శరీర భాగం నుండి వేరుపడి అతడిని ఢీ కొన్న కారు ముందు భాగం పై పడటంతో కారు అద్దం పగిలి తెగిపడిన తల కారు ముందు సీటుపై పడింది. ఆ కారు డ్రైవర్ ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఔటర్ రింగ్ రోడ్డుపై అంజయ్య ఎలా వెళ్లాడు. దారి తప్పి వెళ్ళాడా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు నరేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులతో పాటు స్థానిక కౌన్సిలర్ కొండా ప్రవీణ్ గౌడ్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి సంఘటన పూర్వపరాలను తెలుసుకున్నారు . పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రమాదంలో తల మొండెం నుండి వేరుపడిన సంఘటన తీవ్ర కలకలం రేపింది.

## విద్యుదాఘాతంతో రైతు మృతి



గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6(ప్రభాత ఉదయం)ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన కేటిదొడ్డి మండలం యర్సన్ దొడ్డి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు కురువ బుడ్డన్న (58) తన వ్యవసాయ పొలంలో వరి నాట్ల కోసం పొల్లాన్ని దుక్కి చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ స్థంభం నుంచి బోర్ మోటర్ కు కలుపు సర్వీస్ వైర్ తెగ్గి అతనికి తగలడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. మృతుడికి భార్యతో పాటు కుమారులు ఉన్నారు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ రావు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రతి దరఖాస్తుదారునికి లబ్ధి చేకూరుకుంది

### కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, ఆగస్టు 6 (ప్రభాత ఉదయం) ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రతి దరఖాస్తు దారుడికి లబ్ధి చేకూరుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో చాలా ఉదారంగా వ్యవహరిస్తున్నారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. నియోజకవర్గంలోని 50 మందికి పైగా లబ్ధిదారులకు మంగళవారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో రూ. 45 లక్షలకు పైగా విలువ కలిగిన చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా సీఎంఆర్ఎఫ్ కింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇన్చార్జి రమేష్ కి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



కార్మిక శాఖ కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న జలమండలి ఉద్యోగ సంఘం నేత రాజిరెడ్డి

## కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ను కలిసిన జలమండలి ఉద్యోగ సంఘం నాయకులు

హైదరాబాద్, ఆగస్ట్ 6(ప్రభాత ఉదయం) జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రాజిరెడ్డి , ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంజయ్య భవన్ లో జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ డిపార్ట్మెంట్ సునీత ని మర్యాదపూర్వకంగా కలిశారు.అలానే వచ్చే గుర్తింపు ఎన్నికలు, కార్మిక ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ జహంగీర్ , చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి కిరణ్ గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్నాథ్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గౌస్ పాషా , నరసింహ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , కోశాధికారి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఫతేనగర్ డివిజన్ అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తున్నాం

### కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్...

కూకట్‌పల్లి, ఆగస్టు 6 (ప్రభాత ఉదయం) ఫతేనగర్ డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళుతున్నామని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఆర్ఆర్ అయ్యంగార్ బేకరీ వద్ద ఉన్న సిసి రోడ్డు, నేతాజీ కాలనీలో ఉన్న రెండు వీధుల సిసి రోడ్లను రూ.40 లక్షల నిధులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ నిర్మాణ పనులను ఏ ఈ పవన్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఫతేనగర్ డివిజన్ పరిధిలో దాదాపు 90% శాతం మౌలిక వసతులు ప్రజల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకా మిగతా 10% కూడా అతి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, వెంకట్రామ్ నరసయ్య, కంచి స్వామి, వెంకటేష్, రాము ముదిరాజ్, నందు, సత్యనారాయణ, శ్రీనివాస్ గుప్తా, యాది, రాములు గుప్తా, భూమ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఆల్విన్ కాలనీలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

### ఘనంగా నివాళులర్పించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, ఆగస్టు 6 (ప్రభాత ఉదయం) తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఎల్లమ్మబండ, జయశంకర్ కాలనీలలో జయశంకర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు మన అందరికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, భాస్కర్, మోజెస్, ఫారూఖ్, మహేష్, బషీర్, జనయ్య, మౌలానా, ప్రభాకర్, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులకు కొలతలు తీసుకుంటున్న అధికారులు

## రోడ్డు అండర్ బ్రిడ్జ్ పనులకు అంచనాలు

మల్కాజిగిరి, ఆగస్టు 6(ప్రభాత ఉదయం) మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక తర్వాత నియోజకవర్గ ప్రజలు రైల్వే గేట్ల వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జి పనులు చేపట్టడానికి అధికారులు శ్రీకారం చుట్టారు. మంగళవారం రోడ్లు భవనాల శాఖ డి ఈ సుశీల నేతృత్వంలో వాజపేయి నగర్ రైల్వే గేటు వద్ద ఆర్ %ఐ% బి అధికారులు ఆర్. యూ.బి నిర్మాణం కోసం మార్కింగ్ చేశారు. వాజ్ పాయ్ నగర్ ప్రజలు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యల పై ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి అధికారులకు వెంటనే అంచనాల రూపొందించాలని ఆదేశించారు .దీంతో అధికారులు దృష్టి సారించి, ట్రాఫిక్ సమస్యం పరిష్కారం కోసం ఆర్.యూ.బి నిర్మించాలని సంబధిత అధికారులకు ప్రతిపాదనలు ఇవ్వడమే కాకుండా, ఎప్పటికప్పుడు అన్ని విభాగాల అధికారులతో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పనులు త్వరగా జరిగే విధంగా కృషి చేస్తున్నారు. తన కార్యాలయ సిబ్బందికి కూడా అధికారులతో సమన్వయమవుతూ త్వరలో పనులు ప్రారంభం అయ్యేలా పనిచేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ డి ఈ సుశీల , అసిస్టెంట్ ఇంజనీర్ రంజిత్ , జలమండలి మేనేజర్ నవీన్, స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, సురేష్ తదితరులున్నారు.

## స్థాయికి మించి చికిత్సలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### జిల్లా వైద్య శాఖ అధికారి ఎస్ కె సిద్ధప్ప

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7(ప్రభాత ఉదయం)ఆర్ఎంపీలు తమ స్థాయికి మించి చికిత్సలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్ కె సిద్ధప్ప హెచ్చరించారు. మంగళవారం డిఎంహెచ్ఓ కార్యాలయాంలో జిల్లాల్లో ఉన్న ఆర్ఎంపీ లకు ఆర్ఎంపీలకు ప్రథమ చికిత్స పరిధి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ కె.సిద్ధప్ప మాట్లాడుతూ ఇటీవల గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో ఆర్ఎంపి నరేందర్ రెడ్డి తన స్థాయికి మించి రోగులకు చికిత్సలు నిర్వహించడంతో కొంతమంది రోగులకు అస్వస్థతకు గురయ్యారన్నా ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఉప్పేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఏంజెల్ గోనుపాడు గ్రామంలో పర్యటించి ఆర్ఎంపీ రోగులకు అందించిన చికిత్సలు, చేసిన టెస్టుల గురించి, రోగులకు ఇచ్చిన మందుల గురించి , ఎంక్వయిరీ చేసి పూర్తి నివేధికను జిల్లా కలెక్టర్ కు అందజేశారన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆర్ఎంపీ లకు తెలియజేశారు. జిల్లాల్లో ఆర్ఎంపీలు తమ స్థాయికి మించి చికిత్సలు చేయరాదన్నారు. ఆర్.ఎం.పి ప్రథమ చికిత్సలు మాత్రమే నిర్వహించాలని ప్రథమ చికిత్స అనే బోర్డు రాసుకోవాలని, ఎటువంటి ం (ప్లస్ మార్క్) (రెడ్ లేదా గ్రీన్) మార్కు ప్రథమ చికిత్స బోర్డుపక్కల రాయకూడదన్నారు. రోగులకు ఎటువంటి ఐవీ ఫ్లూయిడ్స్ మరియు యాంటీబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్, స్థిరాయిడ్స్, మందులు ఇవ్వకూడదని, ప్రథమ చికిత్స కేంద్రంలో ఎటువంటి మంచాలు, ఐ వి స్టాండ్స్, ఐ వి ఫ్లూయిడ్స్, నెబులైజర్, ఎక్కువ మొత్తంలో మందులు ఉంచుకోకూడదని సూచించారు. ప్రైవేట్ హాస్పిటల్ కు రెఫర్ చేసే రిఫరల్ స్లిప్పులు మరియు ప్రిస్క్రిప్షన్ లెటర్ లు ఉండకూడదని ఎట్టి పరిస్థితుల్లో గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు అదే విధంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు చికిత్స నిర్వహించకూడదని ఆదేశించారు. జిల్లాల్లో ఎవరైనా ఆర్ఎంపీలు తమ స్థాయికి మించిన చికిత్సలు అందిస్తే చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప్పేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డిఏంజెల్,మరియు సిబ్బంది కె. మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు.



ఆర్ఎంపీ డాక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప



సమావేశంలో పాల్గొన్న ఆర్ఎంపీ డాక్టర్లు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. “RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.